కొడిమ్యాల: పూడూర్‌లోని రైస్ మిల్లులో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

వెల్గటూర్: అంబారిపేటలోని రైస్ మిల్లులో ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

రైస్ మిల్లుల్లో అధికారుల తనిఖీలు

గొల్లపల్లి, జూన్ 23: గొల్లపల్లి మండలం చెందోలిలోని మాధవి, శివసాయి, రాపల్లి లోని సూర్య, శ్రీరాములపల్లిలోని టీఎస్‌ఆర్ రైస్ మిల్లుల్లో మంగళవారం పౌరసరఫ రాల, విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేప ట్టారు. రికార్డులను పరిశీలించారు. మాధవి మిల్లులో 57,852 క్వింటాళ్లు నిల్వ ఉండాల్సి ఉండగా 52,756 క్వింటాళ్లు, సూర్య మిల్లులో 63,483 క్వింటాళ్లకు గానూ 51,897 క్వింటాళ్లు, టీఎస్‌ఆర్ మిల్లులో 59,987 క్వింటాళ్లకు గానూ 55,397 క్వింటాళ్లు, శివసాయి మిల్లులో 47,390 క్వింటాళ్లకు గానూ 47,390 క్వింటాళ్లు ఉన్నట్లు అధికారులు పేర్కొ న్నారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ డీఎం హతీరామ్, ఓఎస్‌డీ ప్రభాకర్, ఎన్‌ఫో ర్స్‌మెంట్ అధికారి లక్ష్మా రెడ్డి, తహసీల్దార్ జమీరొద్దీన్, ధర్మపురి సీఐ రాంనర్సింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ మండలంలో..

మల్లాపూర్, జూలై 23: మల్లాపూర్ మండలం సాతారంలోని భాగ్యలక్ష్మి రైస్ మిల్లు, మొగిలిపేటలోని ఏఎస్‌ఆర్ రైస్‌మి ల్లుల్లో ఆర్డీవో శ్రీనివాస్ తనిఖీలు చేశారు. మిల్లుల్లో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలు, రికా ర్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహ సీల్దార్ వీరసింగ్, ఎస్ఐ కిరణ్‌కుమార్, డీటీ సీఎస్ ఉమాపతి, ఆర్ఐ సురేశ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల మండలం పూడూర్‌లో..

కొడిమ్యాల, జూలై 23: మండలంలోని పూడూర్ గ్రామంలో వెంకటరమణ, వెంక టసాయి రైస్ మిల్లుల్లో స్టేట్ విజిలెన్స్, జిల్లా పౌరసరఫరాల అధికారులు తనిఖీలు చేప ట్టారు. ఈ సందర్భంగా గత వానకాలం, యాసంగి సీజన్లలో కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలు, రికార్డులను పరిశీలిం చారు. కార్యక్రమంలో స్టేట్ విజిలెన్స్ అధికా రులు ప్రభాకర్, లక్ష్మారెడ్డి, జిల్లా అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్, తహసీల్దార్ రాజ మణి, ఎస్ఐ సందీప్, జిల్లా పౌరసరఫరాల ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌రావు, ఆర్ఐ కరుణా కర్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్ మండలంలో..

వెల్గటూర్, జూలై 23: మండలంలోని సాయి సుధా, అన్నదాత రైస్‌మిల్లుల్లో రూ. 2 కోట్లు, శ్రీరామ, రాజరాజేశ్వర రైస్ మిల్లుల్లో రూ. 2.15 కోట్లు తేడా వచ్చినట్లు అధికారులు గుర్తించారు. గడువులోగా షార్ట్ పాల్ అయిన ధాన్యం విలువను ప్రభుత్వా నికి చెల్లించాలని ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రఘువరన్, తహసీల్దార్ ఆర్ శేఖర్, రవి కాంత్, సివిల్ సప్లయ్ డీటీ శ్రీనివాస్, ఆర్ఐ దొంత రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- మోతే, కండ్లపల్లి చెరువుల పరిశీలన

జగిత్యాల రూరల్, జూలై 23: వరద ప్రభా విత ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల అర్బన్ మండలం మోతే గ్రామం లోని చెరువు మత్తడిని మంగళవారం ఆయన పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల నేపథ్యంలో అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని పరిశీలిస్తూ ప్రజలకు అందు బాటులో ఉండాలని ఆదేశించారు. మోతే చెరువు మరమ్మతులకు నిధుల కోసం ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలి పారు. జిల్లాలో వర్షం ఎక్కువ పడడంతో వరద ప్రభావం ఉందన్నారు. అనంతరం కండ్లపల్లి చెరువును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాకు మూడు రోజులు వర్ష సూచన ఉందని, అధికారులు అందుబా టులో ఉండాలని ఆదేశించారు. ఆర్డీవో మధు సూదన్, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుడి నిరసన

జగిత్యాల అర్బన్, జూలై 23: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద మంగళవారం సాయంత్రం తనకు ఉన్నతాధికారులు అకారణంగా మెమో ఇచ్చారని ప్రభుత్వ వైద్యుడు సిరికొండ రవిశంకర్ నిరసన తెలి పాడు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ, జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేటలో పని చేసే ఓ ఏఎన్ఎం విధులకు రాకపోవడంతో వైద్యాధికారులు ఆమెకు మెమో జారీ చేసినట్లు పేర్కొన్నారు. అయితే, సదరు ఏఎన్ఎంకు మెమో జారీ విషయం లీక్ చేశానని తనకు కూడా ఉన్నతాధికారులు మెమో జారీ చేసి నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రవిశంక ర్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించి, సర్ది చెప్పి ఇంటికి పంపించారు.

రౌడీ, హిస్టరీ షీటర్లకు కౌన్సెలింగ్

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 23: రౌడీ, హిస్టరీ షీటర్లపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ, హిస్టరీ షీట్లు ఉన్న వారికి మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు.

అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 23: డెంగ్యూ పట్ల ప్రజలు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. రామలచ్చక్కపేట గ్రామంలో మంగళవారం ఆయన వైద్య సిబ్బందితో కలిసి పారిశుధ్య నిర్వహణను పరిశీలిం చారు. గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వ్యక్తి ఇంటితో పాటు పరిసరాలను పరిశీలిం చారు. కార్యక్రమంలో ఏఎంవో సత్యనారా యణ, ఏఎన్ఎం లావణ్య, కార్యదర్శి సోనీ, హెచ్ఈవో రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, జూలై 23: వర్షాకాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు డెంగ్యూ ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. మండ లంలోని హుస్సేన్‌నగర్, నడికుడ గ్రామాల్లో పలువురికి డెంగ్యూ పాజిటివ్ రాగా, శని వారం ఆయన వారి ఇండ్లతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వైద్యాధికారి వాహిని, మలేరియా అధికారి సత్యనారా యణ, ఎంపీవో జగదీశ్, సీహెచ్‌వో రాంమో హన్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు

సారంగాపూర్, జూలై 23: రంగపేటకు చెందిన పరికిల్ల సురేశ్ ఫిర్యాదు మేరకు కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఒడ్డెర కాలనీకి చెందిన రమతో పాటు మరో ఇద్దరు సురేశ్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించినట్లు చెప్పారు.

కొడిమ్యాలలో చోరీ

కొడిమ్యాల, జూలై 23: మండల కేంద్రం లోని ఎన్‌రెడ్డి లతారెడ్డి, గడ్డం నర్సింహారెడ్డి ఇండ్లల్లో చోరీ జరిగిందిప ఎస్ఐ సందీప్ తెలి పిన వివరాల ప్రకారం.. ఎన్‌రెడ్డి లతారెడ్డి, నర్సింహారెడ్డి కుటుంబసభ్యులు నాలుగు రోజుల క్రితం బంధువుల ఇండ్లకు వెళ్లారు. సోమవారం సాయంత్రం వచ్చి చూడగా ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. పోలీసులకు సమాచారం అందిం చగా, ఘటనా స్థలానికి వచ్చి పరిశీలిం చారు. లతారెడ్డికి చెందిన రెండున్నర బంగారు, నాలుగు తులాల వెండి ఆభర ణాలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. నర్సింహారెడ్డి ఇంట్లో ఎలాంటి వస్తువులు పోలేదు. ఇద్దరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

పుస్తకావిష్కరణ

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 23: వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని జిల్లా సంక్షేమాధికారి నరేశ్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజన్ల పత్రి కలు, చట్టంపై అవగాహన పుస్తకాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. సీనియర్ సిటీజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కార్యాలయ సూపరిం టెండెంట్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో బోనాల జాతర

విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి

జగిత్యాల, జూలై 23: పట్టణంలోని కృష్ణా నగర్‌లో గల అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల, మల్యాల ఎక్స్‌రోడ్డు వద్ద గల అల్ఫోర్స్ (ఎ న్ఎస్‌వీ) పాఠశాలలో ఆషాఢ మాసం పుర స్కరించుకొని మంగళవారం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, తెలంగాణ ప్రజలకు బోనాల పండుగ అత్యంత ప్రీతికరమైనదని తెలి పారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశా లల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

ఎండపల్లిలో మెడికల్ క్యాంప్

వెల్గటూర్, జూలై 23: కలెక్టర్ ఆదేశాలతో ఎండపల్లిలో మంగళవారం రెండుచోట్ల మెడికల్ క్యాంప్ నిర్వహించి 90మందికి వైద్య పరీక్షలు చేశారు. 17మంది రక్త నమూ నాలు సేకరించి, అవసరం ఉన్నవారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్‌వో నయీంముద్దీన్ హాజరై మాట్లాడారు. సీజనల్‌లో వ్యాధులు ప్రబల కుండా సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామస్తు లకు అవగాహన కల్పించాలన్నారు. తరుచూ మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి అవసరం ఉన్నవారికి మందులు అందజే యాలని కోరారు. అనంతరం కోటిలింగా లలో డయేరియా సోకిన వారి ఇంటిని పరి శీలించి పలు సూచనలు చేశారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ లవకుమార్, ఎంపీవో జక్కుల శ్రీనివాస్, కార్యదర్శులు ప్రభాకర్, రక్షిత, గణేశ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

బోనాల పండుగకు ఏర్పాట్లు

మారుతీనగర్, జూలై 23: పట్టణ శివారు లోని మహాలక్ష్మీ ఆలయంలో బుధవారం నుంచి నిర్వహించే బోనాల పండుగకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కాగా, మున్సిపల్ కమిషనర్ మోహన్ మంగళవారం ఆలయాన్ని సంద ర్శించి పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలి చ్చారు. ఆలయ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఏఈ విష్ణు, ముజీబ్, నిజాం, నరేశ్, అశోక్, పారి శుధ్య సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

మల్లాపూర్, జూలై 23: పాతదాంరాజ్ పల్లి, కొత్తదాంరాజ్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 75 మంది విద్యార్థులకు మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారి టబుల్ ట్రస్టు అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నోట్ బుక్స్, స్టేషనరీ అందజేశారు. కార్యక్ర మంలో ట్రస్టు సభ్యులు సునీల్, సాయితేజ, రవి, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 23: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూ ల్‌లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు మంగళవారం సత్యసాయి ట్రస్టు సభ్యులు రికార్డు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు బట్టు రాజేందర్, కోటగిరి మహేం దర్, అమిరిశెట్టి ప్రభు, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెగడపల్లి ఆర్‌ఐగా జమున

పెగడపల్లి, జూలై 23: పెగడపల్లి ఆర్‌ఐగా జమున మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల అర్బన్ మండల తహసీల్ కార్యాలయంలో విధులు నిర్వహి స్తున్న జమున ఇక్కడికి బదిలీపై వచ్చారు.

ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు.. కనెక్షన్ మరిచారు

నిరుపయోగంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

పెగడపల్లి, జూలై 23: పెగడపల్లిలోని పోలీస్ క్వార్టర్ల సమీపంలో విద్యుత్ అధికా రులు నెల క్రితం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వకపోవడంతో నిరుపయో గంగా మారింది. దీంతో ఆ ప్రాంత వాసులు లో-వోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతు న్నారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఇరువైపులా కొత్తగా స్తంభాలు వేసి నివాస గృహాలకు సంబంధించిన విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఈ విషయమై విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా కాంట్రాక్టర్ పనులు చేపట్ట డంలో జాప్యం చేస్తున్నాడని, త్వరగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

జగిత్యాల, జూలై 23: జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ రఘువరన్‌ను మంగళ వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్, పాలక వర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రుణమాఫీ విషయమై వివిధ రకాల అభ్యర్థ నలను కలెక్టర్‌కు వివరించగా, సానుకూ లంగా స్పందించారు. రైతులందరికీ నిబంధ నల ప్రకారం రుణ మాఫీ అవుతుందని, ఎవరికైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసు కువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్ర మంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్య క్షుడు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

జగిత్యాల రూరల్, జూలై 23:పొలాస గ్రామంలో మంగళవారం కళాకారులు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. మలే రియా, డెంగ్యూ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటల రూపంలో కళాకారులు అవగాహన కల్పించారు. ఎంపీడీవో రమా దేవి, కళాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

జగిత్యాల(మల్యాల), జూలై 23: మల్యాల మండలం నూకపల్లి ఆదర్శ పాఠ శాలలో మహిళా సాధికారత బృందం, షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహిం చారు. బాల్య వివాహాలతో అనార్థాలు, బేటీ బచావో బేటీ పడావో, తదితర పథకాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఏఎస్ఐ అలీ బేగ్, షీటీం సభ్యుడు అహ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగికి సత్కారం

జగిత్యాల(మల్యాల), జూలై 23: కొండ గట్టు అంజనేయ స్వామి దేవస్థానంలో అసి స్టెంట్ ఇంజినీర్‌గా పని చేసిన లక్ష్మణ్‌రావు వేములవాడ రాజన్న ఆలయానికి బదిలీపై వెళ్లారు. కాగా, లక్ష్మణ్ రావును మంగళ వారం ఆలయ ఉద్యోగులు, సిబ్బంది స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆలయ ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు సునీల్ కుమార్, కఫీందర్, స్థానాచార్యులు, చిరం జీవి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, SHANEGARAPU KUMMARE NARSAIAH, S/o. SHANEGARAPU KUMMARE RAJAIAH (Old name) R/o. H.No.1-1-82, Kummariwada, Gambhiraopet (V&M), Siricilla Dist. I have changed my name as SANIGARAPU NARSAIAH S/o. RAJAIAH (New name)
NTZ-340076

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

బీఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

జగిత్యాల, జూలై 23: జిల్లాలో మంగళవారం బీఎంఎస్ ఆవి ర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సంఘం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధీర్‌కుమార్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, బీడీ కార్మిక సంఘం నాయకులు రాజేందర్ సింగ్, శ్రీనివాస్ యాదవ్, వీధి వ్యాపారుల సంఘం నాయకులు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

సారంగాపూర్/వెల్గటూర్/కోరుట్ల రూరల్, జూలై 23: సారంగా పూర్, బీర్‌పూర్, వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి, కోరుట్ల మండలం అయిలాపూర్‌లోని రైతు వేదికల్లో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుకు సంబంధించి వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ఏవోలు తిరుపతి నాయక్, అనూష, కరుణ, నాగమణి, ఏఈవోలు వెంకటేశ్, ఆంజ నేయులు, శిరీష, సందీప్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శీత్లా భవానీ వేడుకలు

సారంగాపూర్, జూలై 23: మండలంలోని మ్యాడారం తండా గ్రామంలో మంగళవారం గిరిజనులు శీత్లా భవానీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తండా శివారులోని శీత్లా భవానీ ఆల యంలో గిరిజనులు బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు భుక్యా జవ హర్‌లాల్ నాయక్, ఖార్భారీ, భుక్యా కాశీరాం, మాజీ జడ్పీటీసీ భుక్యా సరళ, భుక్యా సురేందర్ నాయక్, మార్క్‌ఫెడ్ డీఎం దివ్యభా రతి, డాక్టర్ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ భుక్యా అరుణ్ నాయక్, తిరుపతి, ప్రకాశ్, జహీందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి నిరాశ కలిగించిన బడ్జెట్

మెట్‌పల్లి, జూలై 23: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపె ట్టిన బడ్జెట్‌లో విద్య, నైపుణ్య రంగాలకు నిధుల కేటాయింపు నిరా శను కలిగించిందని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు తులసి ఆగమయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో విద్యారంగానికి 12శాతం నిధులు కేటాయిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్య, నైపుణ్య రంగాలకు కేవలం 3 శాతం నిధులు కేటాయించడం శోచనీయమన్నారు.

బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం

కథలాపూర్, జూలై 23: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేక పోవడం బాధాకరమని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి పేర్కొన్నారు. కథలాపూర్ మండలం భూషణ రావుపేటలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

విద్యుత్ సబ్ డివిజన్ కేంద్రాన్ని తరలించవద్దు

మల్లాపూర్, జూలై 23: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ డివి జన్ కేంద్రాన్ని వేరే మండలానికి తరలించవద్దని డీఈ తిరుపతికి కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతిరెడ్డి మంగళవారం రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకెట నారాయణరెడ్డి, నాయకులు ఇట్టెడి నారాయణరెడ్డి, కోటగిరి ఆనంద్‌గౌడ్, గడ్డం మల్లారెడ్డి, గడ్డం అశోక్‌రెడ్డి, కొమ్ముల శంకర్, నర్సారెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీకి సన్మానం

మేడిపల్లి, జూలై 23 : భీమారం మండలం వెంకట్రావుపేట మాజీ ఎంపీటీసీ లక్ష్మి-భూమేశ్‌గౌడ్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలు వాతో సన్మానించారు. ఎంపీటీసీ చేసిన సేవలను కొనియాడారు.

వదిన మృతిని తట్టుకోలేక..

- గుండెపోటుతో మరదలు మృతి

గంగుబాయి (ఫైల్)

గంగుబాయి (ఫైల్)

కోరుట్ల, జూలై 23: వారిద్దరూ వదిన మరదళ్లు. ఒక రిపై ఒకరికి అపురూపమైన ప్రేమానుబంధాలు. పైగా ఇద్దరి పేర్లూ ఒక్కటే.. వదిన గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని మరదలు కుమిలిపో యింది. గంటల వ్యవధిలోని మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్డు కాల నీలో నివాసం ఉంటున్న దువ్వ గంగుబాయి (57), తోట గంగుబాయి (56) వదిన మరదళ్లు. ఇరు కుటుంబాలు కాలనీలో పక్క పక్క ఇండ్లల్లో తమ కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నారు. ఎంతో అన్యోన్యంగా ఉండే వదిన మరదళ్లు కష్టాసుఖాలు పంచుకు నేవారు. 20 రోజుల క్రితం దువ్వ గంగుబాయి పుణేలో ఉంటున్న తన కూతురు దగ్గరకు వెళ్లింది. సోమవారం ఉదయం అక్కడే గుండెపోటుతో మృతిచెందింది. బంధువులు గంగు బాయి మృతదేహాన్ని పుణే నుంచి కోరుట్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంత లోనే విషయం తెలిసిన మరదలు తోట గంగుబాయి తీవ్ర మనోవేదనకు గురైంది. వది నను తలుచుకుంటూ కుమిలిపోయింది. అదేరోజు సాయంత్రం బాత్‌రూమ్‌కు వెళ్తుండగా కింద పడి అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన బంధువులు ఆమెను దవాఖానకు తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఇరువురి కుటుం బాలు శోక సంద్రంలో మునిగిపోయాయి. మంగళవారం ఉదయం వదిన మృతదేహం కోరుట్లకు చేరుకోగా వదిన, మరదళ్లకు ఒకే రోజు బంధువులు అంత్యక్రియలు నిర్వహిం చారు. ఆప్యాయత, అనురాగాలకు నిదర్శనంగా నిలిచే ఈ ఘటన మానవ సంబంధాలకు మచ్చు తునకగా నిలుస్తుంది.

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

వెల్గటూర్, జూలై 23: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో కోటిలిం గాల వద్ద మంగళవారం స్నానాల ఘాట్ వరకు వరద వచ్చి చేరింది.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి

జగిత్యాల, జూలై 23: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అధికారులకు సూచించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యా లయంలో మంగవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆమె మాట్లాడారు. పట్టణవా సులు సమస్యలపై ఫిర్యాదులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను కించపరిచేలా మాట్లాడడం సరికాదు

కథలాపూర్, జూలై 23: దివ్యాంగులను కించపరిచేలా ఐఏఎస్ అధికారి స్మితా సబ ర్వాల్ మాట్లాడడం సరికాదని జాతీయ దివ్యాంగుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గుగు లోత్ రవినాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం దివ్యాంగులతో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో దివ్యాంగుల సంఘం ప్రతి నిధులు తీట్ల శంకర్, భూమేశ్, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు

కోరుట్ల, జూలై 23: పట్టణంలోని మాదాపూర్ కాలనీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం గౌడ యూత్ ఆధ్వర్యంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ సంఘం ప్రతినిధులు రాజారెడ్డి, మహేశ్‌గౌడ్, ప్రసాద్ గౌడ్, రాముగౌడు, వేణుగోపాల్, రామాగౌడ్, తదితరులున్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కథలాపూర్, జూలై 23: కథలాపూర్ మండలం సిరికొండ, చింతకుంట గ్రామాల్లో పారి శుధ్య పనులను మంగళవారం ఎంపీవో ప్రవీణ్ పరిశీలించారు. ఆయన వెంట పంచా యతీ కార్యదర్శులు మోహన్‌నాయక్, నర్సారెడ్డి, తదితరులున్నారు.

మున్సిపాలిటీలకు నిధుల మంజూరుపై హర్షం

కోరుట్ల, జూలై 23: కేంద్ర ప్రభుత్వం అమృత్ జల్ పరియోజన ద్వారా మున్సిపాలిటీ లకు నిధులు మంజూరు చేయడంపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణం లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీని వాస్ విలేకరులతో మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్య దర్శి సంకు నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

వన మహోత్సవం

రాయికల్, జూలై 23: పట్టణంలోని నాలుగో వార్డులో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. కౌన్సిలర్ తురుగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికా రులు, ప్రజలు మొక్కలు నాటారు. అనం తరం కౌన్సిలర్ ఇంటింటికీ వెళ్లి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకట్, వార్డు ఆఫీసర్ పోచయ్య, ప్రత్యూష, హరీశ్, ఆర్పీ రిజ్వాన, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

రాయికల్, జూలై 23: రాయికల్ పట్టణ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజయ్యను కరీంనగర్‌లో మంగళ వారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు కలిసి వినతి పత్రం అందజేశారు. రాయికల్ చిన్న మున్సిపాలిటీ కావడంతో నిధులు లేక అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ ఇబ్బందిక రంగా ఉందని విన్నవించినట్లు తెలిపారు.

పల్లె దవాఖాన..

రాయికల్, జూలై 23: మండలంలోని భూపతిపూర్ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు చేయాలని విజేత స్పోర్ట్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యా ధికారి సతీశ్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు సోమ రమేశ్ రెడ్డి, మామిడాల నాగరాజు, గుండోజీ నరేశ్, చిట్టెటి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

వంతెనకు మరమ్మతులు

కొడిమ్యాల, జూలై 23: మండల కేంద్రం నుంచి సంద్రల్లపల్లి వెళ్లే దారిలో ఉన్న వంతెన వర్షాలకు కోతకు గురైంది. కాగా, తహసీల్దార్ రాజమణి మంగళవారం మట్టి పోయించి మరమ్మతులు చేయిం చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగుల మల్లేశంయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కోరుట్ల రూరల్, జూలై 23: యూత్ ఫర్ యాంటీ కరెప్షన్ సంస్థ జిల్లా కో-ఆర్డినేట ర్‌గా మండలంలోని నాగులపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి జీవన్‌రెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపకుడు రాజేంద్ర పల్నాటి మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు.

కోరుట్ల, జూలై 23: బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శిగా కచ్చు రమేశ్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ పట్టణాధ్యక్షుడు వెంకటేశ్ ఉత్తర్వులు జారీ చేశారు. రమేశ్ మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శికి సత్కారం

కొడిమ్యాల, జూలై 23: మండలంలోని అప్పారావుపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శరత్ చంద్రకు స్థానిక యువకులు మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, యువకులు అయిత గణేశ్, రేకులపల్లి గంగారెడ్డి, గరిగంటి చంద్రయ్య, గంటి నరేశ్, నర్సింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, జూలై 23: జగిత్యాల రూరల్ మండలం చలి గల్, మోరపెల్లి గ్రామాలకు బుధవారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విని యోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి

కోరుట్ల, జూలై 23: పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య సమరయోధులు బాల గంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ జయంతి నిర్వహించారు. మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పాఠశాల కరస్పాండెంట్ బ్రహ్మన్నగారి శంకరశర్మ, ప్రిన్సిపాల్ కిరణ్, తెలుగు ఆచార్యుడు కలకుంట్ల నితీన్‌కుమార్, తదితరులున్నారు.

పెన్షనర్లను నిరాశపరిచిన బడ్జెట్

జగిత్యాల, జూలై 23: పార్లమెంట్‌లో మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ పెన్షనర్లను తీవ్రంగా నిరాశపరిచిందని తెలంగాణ పెన్ష నర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంఘం నాయకులు బొల్లం విజయ్, గౌరిశెట్టి విశ్వనాథం, పీసీ హన్మంత్ రెడ్డి, ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, విఠల్, కే సత్యనారాయణ, గంగాధర్, పబ్బా శివానందం, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కెపాసిటర్ బ్యాంక్‌ల ఏర్పాటు

జగిత్యాల, జూలై 23: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు జగిత్యాల సర్కిల్ పరిధిలోని సబ్ స్టేషన్లలో 115 కెపాసిటర్ బ్యాంకులు పెట్టినట్లు సూపరింటెండెంట్ సత్యనా రాయణ తెలిపారు. వోల్టేజీలో హెచ్చు తగ్గులు లేకుండా కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. వ్యవసాయ పంపుసెట్లు, పరిశ్రమల్లో ట్రాన్స్‌ఫార్మర్లకు కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

వేంకటేశ్వర ఆలయ భూముల సర్వే

కోరుట్ల, జూలై 23: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన పట్టా భూములను మంగళవారం రెవెన్యూ, ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేశారు. కార్యక్రమంలో సర్వేయర్ కుమారస్వామి, ఎండోమెంట్ జోనల్ సర్వేయర్ అనిల్, తహసీల్దార్ కిషన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి విక్రమ్, జూనియర్ అసి స్టెంట్ నర్సయ్య, ఆయా ఆలయాల ఉద్యోగులు గంగాధర్, మనో హర్, రాజేందర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జూలై 23: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో చేరుకున్న భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు నిర్వహించారు. అనం తరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామి వా రలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బం దులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.